

# విషక్రిమి

## వసుంధర

క్లాలేజీలో అమ్మాయిల గురించి ్రవంగా చర్చ సాగిపోతోంది. కుర్ర క్చరర్లు చాలా ఉద్రేకపడిపోతూ నోటికివ ి రీతిగా మాట్లాడుతున్నారు. ఆ సంభాషణ ే దొర్లే అశ్లీలపదాలూ, అసభ్యభావాలూ ముడ్చు కోవడానికి చాలా ఇబ్బంది పడిపో న్నాడు కృష్ణ. అత నా కాలేజీలోనే కెమిస్ట్రీ ాన్‌స్ట్రే టరుగా పనిచేస్తున్నాడు.

"ఆహా—అందమంటే మీనా దేనోయ్ ........"భద్రం అంగాంగ వర్ణన మొదలు పెట్టాడు. కృష్ణకు కొంచెం కష్టమ ంచింది.

"తప్పు చేసేవాళ్ళను సరైన ార్గంలో పెట్టవలసిన గురువులు మీరు. క ే చేను మేపినట్లు మీరే అమ్మాయిల గురించి ఇలా మాట్లాడ్డం అంత బాగోలేదు...." అన్నా డతను తెగించి.

భద్రం ముఖం ఎర్రబడింది మూర్తి తెల్లబోయాడు. చంద్రశేఖర్ ఆశ్చర్యంగా ముఖంపెట్టి—"కృష్ణ ఇంతబుద్ధిమంతుడని నేనెప్పుడూ అనుకోలేదే—" అన్నాడు.

భద్రం ఒక్క నిముషం తమాయించు కున్నాడు. అతనికి చాలా కోపం వచ్చింది. అతనూ, కృష్ణా చిన్ననాటి స్నేహితులు. కొంచెం చనువు ఎక్కువేనని చెప్పుకో వచ్చును. ఆ చనువువల్లనే భద్రాన్ని కృష్ణ అంతమాట అనగలిగాడు.

తప్పుచేసినందుకు సిగ్గుపడని మనిషి— తప్పు ఎత్తి చూపించిన వాడిమీద ఆగ్రహి స్తాడు. మనుష్య సహజమైన ఈ ప్రవృత్తికి భద్రం ఏమాత్రమూ అతీతుడుకాడు. సూటిగా ఎలా దెబ్బతీయాలో అతనికి తెలుసును కూడా — అందుకే— "అతనికేమండీ— చద్దెన్నం తిన్నమ్మ మొగుడాక లెరగదం టారు-మనబాధ అతనికేం తెలుసు. మనకతని లాంటి అదృష్టం దొరికితేనా — చస్తే ఇలాంటి కబుర్లు చెప్పం........" అన్నా డతను.

వెంటనే మూర్తికూడా అందుకున్నాడు- "మనం కేవలం వాక్శూరులం మాత్రమే—

అతగాడు కార్యశూరుడు కూడా నన్నమాట చెప్పారు కాదేం?"

భద్రం ఉద్దేశ్యమేమిటో అందరకూ అమైందనడానికి మూర్తిమాటలే సాక్ష్యం అందరితోపాటు కృష్ణకూ అర్థమైంది. ఈసారి ముఖం ఎర్రగా చేసుకోవడం అతవంతయింది— "ఏమిటి నీ అభిప్రాయం?" అన్నాడు.

కృష్ణను రెచ్చగొట్టే విధంగా నవ్వాడు భద్రం— "ఆహా నంగనాచివయ్యా బాబు మీ కథ ఎవరికీ తెలియదనుకుంటున్నావ్ కాబోలు! ఆ పకపకలూ, వికవికలూ-అడపతడపా భోజనాలూ, సినిమాలూ-పేకాటలూ ఓహోహో అదృష్టమంటే నీదేలే—పక్కవలసిన పిట్టనే పట్టావు—"

ఈసారి కృష్ణ లేచినిలబడ్డాడు- "భద్రం అడిగినదానికి సూటిగా జవాబు చెప్పు పిట్టంటే ఎవరు నీ ఉద్దేశ్యంలో-చెప్పు— ఊఁ...." అన్నాడు. అతను కొంచెం ఆవేశంగా ఉన్నాడు. కళ్ళు కొద్దిగా ఎర్రబడ్డాయి భద్రం చెప్పబోయే జవాబు తెలిసినట్లూ— అది అతని నోటినుండి వెలువడగానే ఏదో చేయనున్నట్లూ—అతని ముఖకవళికలు చెబుతున్నాయి.

కృష్ణ ఆకారం చూసి భద్రం తడబడ్డాడు. "భయమెందుకోయ్-చెప్పవోయ్-" అంటూ చంద్రశేఖర్ భుజం తట్టేక భద్రానికి ధైర్యం వచ్చింది-"నాకేంభయం-ఇతగాడికీ శారదకూ గల సంబంధం తెలియని దెవరికి?"— అన్నాడతను.

"ఏమిటి కూశావ్?" అన్నాడు కృష్ణ. మరుక్షణం భద్రం చెంప ఛెళ్ళుమంది.

కృష్ణ భద్రాన్ని కొట్టి ఆ గది గుమ్మం బయటకు వెళ్ళి అక్కడ ఒక్క క్షణం ఆగి- "కొట్టానని బాధపడకు. నువ్విప్పుడన్న లాంటి సంబంధం నీకు సుబ్బలక్ష్మితో ఉందని నేనంటే నువ్వేం చేస్తావో-నేనూ అదేచేశాను...." అని వెళ్ళిపోయాడు.

సుబ్బలక్ష్మి భద్రానికి అక్కగారవుతుంది.

* * *

ఆ రోజల్లా కృష్ణకు మనసు మనసులో లేదు. అతని కన్నులలో శారదరూపం కదలాడుతోంది.

ఆమె చాలా అందంగా ఉంటుంది. సన్నగా, నాజూగ్గా ఉంటుంది. తియ్యని కంఠం. మెరిసేకళ్ళు, చల్లని మనసు, ఈ లక్షణాలు గల ఆమె సుబ్బారావు అర్ధాంగి. సుబ్బారావు శారదకు తగ్గవరుడని అనలేము గానీ-అతనూ బాగానే ఉంటాడు. ముఖ్యంగా దంపతుల మనసులు చక్కగా కలిశాయి.

వారి దాంపత్యం అన్యోన్యంగా నడిచిపోతోందని కృష్ణకు తెలుసును. ఎందుకంటే ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో వారినతడు చూస్తూనే ఉంటాడు కనుక. అందుక్కారణం — వారు ఒకే ఇంట్లో ఉంటున్నారు.

సుబ్బారావుకు వంద రూపాయలకు చక్కని ఇల్లు దొరికింది. అయితే అంత ఇల్లు అతని కనవసరం. కాబట్టి ఇంట్లోకి ఇమడకుండా వీధిలోకి వున్న చిన్న గదిని అతను వేరే ఎవరికైనా అద్దెకివ్వదలిచాడు. ఆ విధంగా కృష్ణ ఆ ఇంట్లో ప్రవేశించాడు.

సుబ్బారావు దంపతులిద్దరూ కలుపుగోలు స్వభావం కలవారు కావడం మూలానా— తనకున్న మొహమాటాన్నంతా పోగొట్టుకుని ఆ దంపతుల కత్యంత ఆప్తుడై పోయాడు కృష్ణ. తరచుగా వారు ముగ్గురూ కలిసి సినిమాలు చూస్తూండడమూ పేకాడుతూండడమూ జరుగుతూండేది. పండగల్లో భోజనం కూడా అతను వారింట్లోనే చేయవలసి వచ్చేది. అయితే కృష్ణకు ఈ పద్ధతిమూలంగా ఏవిధమైన ఇబ్బందీ కలగలేదు. ఎందుకంటే నిర్మలమైన నిండు హృదయంతో వారాహ్వానించేవారు. స్వంతింట్లోలా ఆదరించేవారు. ఎరమరికాలన్నవి లేకుండా ముగ్గురూ మాట్లాడుకునేవారు.

వారి స్నేహం పాలవలె స్వచ్ఛమైనది. గంగాజలాలవలె వారి మనసులు నిష్కల్మషమైనవి.

కృష్ణ నైతిక విలువకు ప్రాధాన్యత నిచ్చే మనిషి. తన ప్రవర్తన గురించి అతను కొన్ని ఖచ్చితమైన నిబంధన లేర్పరచుకున్నాడు. అవి అతిక్రమించకుండా జీవించడమే అతని ఆశయం.

తన చుట్టూ ఉండే మిత్రబృందం కృష్ణను చాలా కలవరపరుస్తూండేవారు. ఆ మిత్రులు దుర్మార్గులుకారు. అవినీతిపరులూ కారు. కానీ వాళ్ళకు వాక్శుద్ధిలేదు. అది కృష్ణకు నచ్చదు. అజ్ఞాతంగా మనలో ఉన్న కోర్కెలను క్రియారూపంలో తీర్చుకునే ధైర్యం లేనప్పుడు—వాక్శుద్ధి లోపిస్తుందని అతని అభిప్రాయం.

కాలేజీ నుంచి కృష్ణ ఇంటికి వెళ్ళి గది తలుపు తీస్తూండగా శారద ఆహ్వానం వినిపించింది. "రండి కాఫీ తీసుకుందురుగాని, ఆయన కూడా ఇప్పుడే వచ్చారు."

"ఎందుకండీ—నేను బయట తాగే వచ్చాను...." అన్నాడు ఇబ్బందిగా కృష్ణ.

"ఆ సంగతి నాకూ తెలుసులెండి. రోజూ నేను మాత్రం మిమ్మల్ని కాఫీకి పిలుస్తానా? సుబ్బారావుగారి కింక్రిమెంటు వచ్చిందట. మీకు కాఫీ ఇవ్వాలన్నారు—" అంది శారద.

కృష్ణ తనలో తను నవ్వుకుని— "మీ ఆయనకు నెలకు రెండుమూడు సార్లైనా ఇంక్రిమెంట్లు వస్తున్నాయి. దయుంచి నాక్కూడా ఆ కంపెనీలో ఏదయినా ఉద్యోగం దొరుకుతుందేమో చూడమనండి-" అన్నాడు. తన్ను కాఫీకి పిలవడానికి ఇంక్రిమెంటో వంకని అతనికి తెలుసును.

కృష్ణ వెళ్ళేసరికి సుబ్బారావో కుర్చీలో కూర్చుని ఉన్నాడు. కృష్ణను చూస్తూనే అతను—"రండిరండి! మిమ్మల్నో విషయం అడగాలనుకుంటున్నా—" అన్నాడు.

కృష్ణ తనూ ఓ కుర్చీలో కూర్చుని— "ఏమిటో అడగండి!" అన్నాడు కుతూహలంగా.

"అబ్బే ఏంలేదు — మీరు టీకాలు వేయించుకున్నారా?"

"లేదు—ఎందుకూ?"

"టీకాలేందుకూ అంటారేమిటండీ — మశూచి రాకుండా ఉండడానికి!"

"ఆ సంగతి నాకు తెలుసుననుకోండి. కానీ హఠాత్తుగా మీరిప్పుడు టీకాల గురించి మాట్లాడుతూంటే?"

"కారణముందిలెండి. భద్రయ్యగారికి మశూచి సోకింది—"

ఉలిక్కిపడ్డాడు కృష్ణ.

భద్రయ్యగారి గురించి ఆ వీధిలో అందరకూ తెలుసు. యాభైఏళ్ళ వయసులో కూడా ఆయన పిడిరాయిలా ఉన్నాడు. అనారోగ్యమంటే అర్థం తెలియని మనిషి ఆయన.

టీకాల వాళ్ళొచ్చినప్పుడల్లా ఆయనకు పూనకం వచ్చేది. కనబడ్డ ప్రతి ఒక్కరి వద్దా ఉపన్యాసం దంచేసేవాడు. ఏదో రోగానికి భయపడి శరీరాన్ని మందుల పరం చేయడాన్నాయన తీవ్రంగా నిరసించేవాడు. ఒక పర్యాయం సుబ్బారావు కూడా ఆయనకు శ్రోత అయ్యాడు. ఆయన ఉపన్యాసం విని-

"రోగం భయంకరమైనదైనప్పుడు, ఆరో ం సోకే ప్రమాదమున్నప్పుడు — దా రాకుండా ఆపగల మందుంటే—ఉపయోగి కోవటం తప్పా" అనడిగాడి సుబ్బార. దానికి భద్రయ్యగారు చాలా సింపుల్‌గా — "తప్పే!" అని జవాబిచ్చారు.

"నిజంగానే భద్రయ్యగారు చాలా రో గ్యమైన మనిషి. కానీ అతి సూక్ష్మ న మశూచి విషక్రిమి నాయన నిరోధ చ లేకపోయారు...." అంది శారద.

"అందుకే టీకాలు వేయించుకో లి మరి—" అన్నాడు సుబ్బారావు.

కృష్ణ మాట్లాడలేదు. అతని మనసేద లా అయిపోయింది.

* * *

హఠాత్తుగా కృష్ణకు మెలకువ వచ్చి ది. లేచి టైము చూసుకున్నాడు. అప్పుడు ము మధ్యాహ్నం రెండున్నర.

తనకు మెలకువ రావడానికి కారణ మైన కల అతనికి గుర్తు వచ్చింది. అతని లు పులకరించింది. కానీ ఏదో మూలనించి తని అంతరాత్మ అడుగుతోంది— "నీ కిటు ంటి కల ఎందుకు వచ్చింది?"


జవాబు అంతరాత్మకు తెలియదు ను కనా? అందుకే కృష్ణ దానికి జవాబివ్వ దు.

అతను తువ్వాలు భుజాన వేసుకుని — సబ్బుబిళ్ళ చేతబుచ్చుకుని గదిలోంచి యటకు వచ్చాడు.

ఆదివారం నాడు ఆ టైములో వ ండా తలుపులు జేర్లవేసి మాత్రమే వుంట ని అతనికి తెలుసు. కానీ ఈరోజు పిన వెంటనే తలుపులు తెరచుకోగానే అ ని మనసు పరిపరివిధాల పోయింది.

వరండాలోంచి దొడ్లోకి దారి ంది. దొడ్లో కుళాయివుంది. కుళాయిపక్క పెద్ద నీళ్ళకుండీవుంది. ఆ కుండీనిండా ఎ డూ నీళ్ళుంటాయి. కృష్ణవెళ్ళి ముఖం కడు వి వచ్చాడు. మళ్ళీ వరండాలోకి వచ్చి పుడు అతనిలో కొద్దిగా వణుకుకూడా వుంది. తన గదిలోకి వెళ్ళి సబ్బు, తువ్వాలు అ డే వదిలేసి బట్టలుమార్చుకుని మళ్ళీ వరం లోకి వచ్చేడతను. ఈసారి వరండాతలుపు సియ పెట్టాడతను.

అతని శరీరం వేడిగావుంది. ళ్ళూ చేతులూ వణుకుతున్నాయి. అతను మ్మ దిగా ఒకగదిలోకి దారితీశాడు. ఆ దిలో



మంచంమీద శారద నిద్రపోతోంది.

మనం మన శరీరం సంగతి మరచిపో యేది నిద్రలోమాత్రమే!శారద నిద్రలోవుంది. ఆమెకు శరీరం సంగతి పట్టినట్టులేదు. ఒంటి మీద సరయిన అచ్ఛాదనలేని శారదరూపాన్ని కృష్ణ మొదటిసారిగా చూశాడు.

కృష్ణ ఇప్పుడు విపరీతమైన వుద్రేకంలో వున్నాడు. అతని వుద్రేకానికి అనుకూలమైన ఆలోచనలు బుర్రలో గిరగిరా తిరిగిపోతు న్నాయి.


"సుబ్బారావు క్యాంపులో వున్నాడు. ఇంట్లో నేనూ, తనూమాత్రమే ఉన్నామని తెలుసు. అయినా ఆమె వరండా తలుపుతీసే వుంచింది. తన పడకగదికూడా నాకు అందు బాటులో ఉంచింది. ఇప్పుడు పక్కమీద నిర్లక్ష్యంగా పడుకొని నిద్రపోతోంది.ఇవన్నీ ఏమని చెబుతున్నాయి?"

కృష్ణ మనసు పరిపరి విధాలపోతోంది. ఇదివరలో శారద తనపట్ల మసలిన విధానాల కసలయిన అర్థాలు ఇప్పుడిప్పుడే అతనికి బోధపడుతున్నాయి.

కృష్ణ చూడ్డానికి సినిమా హీరోలా వుంటాడు. అటువంటతన్నిచూసి ఏ ఆడది అయినా మోహిస్తుంది. అటువంటప్పుడు శారదలాంటి ఆడది—అందులోనూ సుబ్బా రావులాంటి సామాన్యుడితో కాపురంచేస్తున్న ఆడది-తనను మోహించదూ? అజ్ఞానంలో పడిపోయి — ఇంతవరకూ బంగారంలాంటి అనేక అవకాశాలను జార విడుచుకొన్నాడ తను.

అనేక సంఘటనలతనికి గుర్తు వస్తు న్నాయి. తనకు కాఫీ యిచ్చేటప్పుడు చాలా సార్లు వేళ్ళుతగిలించింది శారద. ఏదయినా జోక్ వేసినప్పుడు—విపరీతంగా నవ్వుతూ— పైట జారిపోయినా వెంటనే సరిజేసుకోని సందర్భాలనేకం వున్నాయి. పేకాటలో ఒకో సారి ఇద్దరూకలిసి సుబ్బారావునేడిపించేవారు. అటువంటప్పుడు తనకు సౌజ్ఞలు చేయడం కోసం రెండుమూడు సార్లు కన్నుకొట్టింది శారద. సినిమా థియేటరువద్ద పొరపాటున తను మరోవేపుకు పోతూంటే—ఒకసారి చేయి పట్టుకొని లాగింది శారద.

ఇవన్నీ మామూలు సంఘటనలుగా భావిం చాడు తను. వాటికి సరయిన అర్థం చాలా




ఆలశ్యంగా తెలుసుకొన్నాడు తను. యిం ఆలశ్యం జరగనివ్వరాదు. ఇంతకాలం శార( తననొక చవట వెధవకింద కట్టి వుంటుంది నిరుత్సాహంతో వేగిపోతూండే వుంటుంది. ఆమె కలలను నిజం చేయాలి.

కల అనుకోగానే తనకిందాక వచ్చిన కల గుర్తుకొచ్చింది. ఆ కల....అది కేవలం కల మాత్రమే. అది నిజంకావాలి....

కృష్ణ చొరవచేసి వెళ్ళి మంచం మీద కూర్చున్నాడు.

శారద గాఢనిద్రలోవుంది. ఆ నిద్రలోనే ఆమె ఒకసారి కదిలింది. ఆ కదలికలో ఆమె శరీరంమీద మరో ఆచ్ఛాదనకొద్దిగాతొలగింది.

కృష్ణ ఉద్రేకం పట్టలేకపోయాడు. అతనామెపక్కలో చోటు చేసుకుని ఆమెపై చేయి వేశాడు. ఆ నిద్రలోనే ఆమెచేయి అతనిమీద పడి దగ్గరగా లాక్కొంది. ఇంక కృష్ణకు అడ్డులేదు. అతనామెను గట్టిగా కౌగలించుకొని బలంగా ముద్దుపెట్టుకొన్నాడు.

శారద ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. "ఎవరు?" అంది కంగారుగా. తనపట్టు సడలించకుండానే—"నేను-కృష్ణను" -అన్నాడు కృష్ణ నెమ్మదిగా.

ఆమె అతన్ని పక్కకుతోసి "ఏమిటిది?" అంది కంగారుగా.

"నేనుండలేనుశారదా—ఒక్కసారి...." కృష్ణ తడబడుతున్నాడు.

శారద అతన్ని విదిలించుకుని మంచం దిగింది. ఒక్కసారి కళ్ళు నులుముకొని— "తమ్ముడూ ఏమిటది? నేనెవరనుకుంటున్నావ్?" అంది.

తమ్ముడూ అన్నమాటతో కృష్ణలోని నిషా దిగిపోయింది. అతడు చటుక్కున అక్కడ నుంచి లేచి బయటకు వెళ్ళిపోయాడు. ఎన్నడూ లేనిది శారద అతని వెనకేవెళ్ళి—వరండా తలుపులు వేసివచ్చింది.

సాయంత్రం అయిదారు గంటల సమయంలో ఆమె కొద్దిగా ధైర్యంచేసి వరండా తలుపులుతీసి చూసేసరికి-వీధిగది బార్లా తెరిచి వుంది. ఆగదిలో ఎవ్వరూలేరు. ఏమీలేవు.

* * *

శారదకు రిజిస్టరుపోస్టులో ఒక పార్శిల్ వచ్చింది. అది కృష్ణదగ్గర్నుంచి. అందులో ఒకపుస్తకం. ఒక ఉత్తరం వున్నాయి. ముందు శారద పుస్తకాన్ని చూసింది. దాన్ని చూస్తూనే ఆమెకు కృష్ణమీద మరింత ఏహ్యభావం కలిగింది. ఆ తర్వాత వద్దనుకుంటూనే ఉత్తరం చదివింది. ఉత్తరంలోని సంబోధన ఆమెకాశ్చర్యాన్ని కలిగించింది.

"అక్కా!

ఇలా పిలవడంద్వారా ఆ పదానికే అపచారం చేస్తున్నానని నాకు తెలుసును. కానీ )మ్మల్ని పిలవడానికి నాకున్న పద మదొక్కటే కావడంవల్ల తప్పలేదు.

ఎంతో ఆదర్శప్రాయంగా నా జీవితాన్ని డపాలని అనుకున్నాను. ఇంతకాలం అలాగే డచింది కానీ ఆరోజుతో అన్నీ దెబ్బతినే యి.

మీగురించి నేనెన్నడూ నీచంగా ఆలోంచలేదు. మీరెన్నడూ నాదృష్టిలో ఒక క్కగా మాత్రమే వుండేవారు. కానీ హఠా గా....

కేవలం బ్రహ్మచర్య చాపల్యంకొద్దీ మీ )దులో పంపిస్తున్న పుస్తకాన్ని చదివాను. పుస్తకం నా ఆలోచనల స్వరూపాన్నే మార్చివేసింది. ఆడదానికి నీతి అన్నదిలేదనీ. పెళ్ళయినా. కాకపోయినా - పరాయిమగవాడి కోసం ఆడది ప్రాకులాడుతూంటుందనీ ఇందులోని కథలు నాకు చెప్పాయి. కథలలోని సంఘటనలన్నీ సహజంగా నిత్య జీవితంలో జరిగేవిగా ఉన్నాయి. పరిణామాలు మాత్రం శృంగారపరంగా ఉన్నాయి. పైట జారిపోయినా సవరించుకోకుండా నా ముందు ఎన్నో పర్యాయాలు తిరగబడి నవ్వారుమీరు. అది మీకు నాపై గల కోరికకు కారణంగా అభివర్ణించిందీ పుస్తకం. కానీ మాఅక్కకూడా నా ముందలాగే ప్రవర్తిస్తుందన్న విషయం మీరు నన్ను తమ్ముడూ అని పిలిచేదాకా స్ఫురించలేదు.

ఈ పుస్తకం ఉద్రేకాలను రెచ్చగొట్టడమే కాదు. మగవాడికి ఆడదానిమీదున్న గౌరవం పోగొడుతుంది. ఇదొక విషక్రిమి. నైతికంగా ఎంతో ఆరోగ్యవంతుడ ననుకొన్న నేనీ విషక్రిమికి లొంగిపోయాను. కారణం ఈ విషక్రిమి బారినుండి రక్షించుకోడానికి టీకాలు లేవు.

టీకాలు వేయించుకోని పాపానికి భద్రయ్యగారికి మశూచిసోకి—శరీరమంతా మచ్చలు నింపింది. ఇప్పుడు నా శరీరంనిండా కంటికి కనిపించకపోయినా-నా మనసుకు కనిపించే మచ్చ లనేకం ఉన్నాయి. అవి మరి చెరిగిపోవు.

ఇంత ప్రమాదకరమైన విషక్రిమి దుకాణాల్లో ఎంతో సులభంగా లభ్యమవుతోంది. దీన్ని నిర్మూలించవలసిన ఆవశ్యకతను ప్రజలూ, ప్రభుత్వమూ ఎందుకు గుర్తించడంలేదో నాకర్థం కావడంలేదు. అలక్ష్యంచేస్తే-ఇది అనతికాలంలోనే మానవజాతి నైతిక విలువలనే తుడిచిపెట్టే స్థాయికి విజృంభించవచ్చు. అప్పుడు దీన్ని కంట్రోల్ చేయడం ఎవరికీ సాధ్యం కాకపోవచ్చు.

జీవితంలో నా ముఖాన్ని మీకు చూపించలేను. కానీ నన్ను సానుభూతిలో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను.

మీ తమ్ముడు కావాలనుకునే

కృష్ణ"

శారద ఒకసారి ఆ పుస్తకంలోని కథలు చదివింది. మొదలెట్టినపుడు సాఫీగానే ఉన్నా-క్రమంగా ఆ కథ లామెలో ఉద్రేకాలను రెచ్చగొట్టాయి. నాలుగైదు కథలు పూర్తిచేశాక-అప్రయత్నంగానే - ఆరోజు కృష్ణను తమ్ముడూ అని పిలిచి తప్పుచేశానేమో నని ంచిందామెకు. □